## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 48 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 31 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం



కాన్పూర్, మే 30 (ప్రభాత ఉదయం): ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పుర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే

..మిగతా 2లో



## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

**ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ**

**కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం**

**కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ**

**ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు**

హైదరాబాద్, మే 30 (ప్రభాత ఉదయం): కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారాకేసీఆర్ పార్టీలో ఉన్నారా కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. భారత్-పాక్ అంశపై

..మిగతా 2లో

## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు





**కమిషన్ ముందు చర్చించే అంశాలపై హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్**

గజ్వేల్, మే 30 (ప్రభాత ఉదయం): కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.



## జూరాలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 30(ప్రభాత ఉదయం) ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణానదిలోకి వరద నీరు వచ్చి చేరడంతో జూరాల ప్రాజెక్టు నిండుకుండలా మారాయి. శుక్రవారం సాయంత్రానికి ఇన్‌ఫ్లో 60,000 క్యూసెక్కులు నమోదు కాగ, రాత్రి జూరాల డ్యాంకు 50,000 క్యూసెక్కుల వరద ప్రవాహం నమోదైంది. మొదట 5 స్పిల్ వే గేట్ల ద్వారా 20,262 నీటిని దిగువకు విడుదల చేశారు. ఆతర్వాత వరద ప్రవాహం తగ్గడంతో గేట్లను పూర్తిగా మూసి వేసినట్లు అధికారులు వెల్లడించారు. కృష్ణానదికి వస్తున్న వరదను దృష్టిలో పెట్టుకుని జూరాల జల విద్యుత్ కేంద్రంలో 4 యూనిట్ ల ద్వారా విద్యుత్తుత్పత్తి ప్రారంభించినట్లు జెన్‌కో అధికారులు తెలిపారు. అదే విధంగా జూరాల ఆయకట్టు పై ఆధారపడిన కుడి కాలువతో పాటు నెట్టెంపాడు ఎత్తిపోతలకు నీటిని విడుదల చేశారు. శుక్రవారం రాత్రి జూరాల జలాశయంలో 9.657 టీఎంసీలు పూర్తిస్థాయి నీటిమట్టం ఉండగా ప్రస్తుతం 7.855 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

**విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం..**

గద్వాల : జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఎగువ నుంచి వరద వస్తుండటంతో జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో నాలుగు యూనిట్ ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించగా విద్యుత్ ఉత్పత్తికి 24,931 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నారు.

## జూరాల కుడి కాలువకు నీటిని విడుదల చేసిన
# గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**కృష్ణమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**



గేటు వాల్ తిప్పి కుడి కాలువ కు మీరు వదులుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



జూరాల కుడికాలువ లో నీరు వారుతున్న దృశ్యం

గద్వాల జిల్లా ప్రతినిధి మే30(ప్రభాత ఉదయం) ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడి కాలువ కు శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాగు నీరు విడుదల చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ..... 18 సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు రావడంతో నీటిని తొందరగా విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం కూడా ఏరువాక పూర్ణిమ పండుగ అప్పుడు నీటిని విడుదల చేసేవారు అప్పట్లో పెద్దలు ఏరు ముందా నీరు ముందా అని మాటను ఎక్కువగా చెప్పేవారు. కానీ ఈ సంవత్సరం ముందస్తుగా వర్షం కురియడంతో జూరాల ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరిందని, వరదను దృష్టిలో పెట్టుకుని జూరాల కుడి కాలువ ద్వారా సాగుకు నీటిని విడుదల చేయడం వల్ల రైతులు ముఖాల్లో సంతోషం కనిపిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. గద్వాల నియోజకవర్గం రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు పంటలకు సాగునీరు అందిస్తామన్నారు. రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేసి, వెంటనే వారి ఖాతాలో డబ్బులను కూడా జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మరొకసారి రైతులు పంట వేసుకోవడానికి సిద్ధమవుతూ ఆ సందర్భంలోనే ముందస్తుగానే వర్షాలు రావడంతో రైతులకు రెండు పంటలకు సరిపడే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా రిజర్వాయర్లు కాలువలకు చెరువులకు కు నీటిని అందించడం జరుగుతుందన్నారు.ఏ ప్రభుత్వాలు వచ్చిన రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లు ఇప్పటికే ఆన్ చేశామని, రిజర్వాయర్ల ద్వార కాలువలకు సాగు నీరు వదలడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ, జిల్లా పార్టీ సీనియర్ గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, భగీరథ వంశీ, ఈశ్వర్, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి

# విద్యార్థులనుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు

### అధిక ఫీజులను అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి

### సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారికి వినతి పత్రం అందించిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్

కూకట్ పల్లి, మే 30 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తాన్ని తాగుతున్నారని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ విద్యార్థి విభాగమైన ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ కళాశాలలో అదిక ఫీజులు వసూలు అట్టి కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారికి వినతి పత్రం అందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య పేరిట ఒక మాఫియా లాగా దోపిడీ చేయడం జరుగుతుందని, పలు కార్పొరేట్ కళాశాలలలో అధిక ఫీజులు వసూల్ చేస్తూ అలాగే అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పుస్తకాల అమ్మడం నేరం, కానీ ఈ కళాశాలలో దానికి గవర్నమెంట్ కు వ్యతిరేకంగా పిల్లల తల్లిదండ్రుల రక్తం తాగుతూ వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దీనివల్ల తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కుల, మతాలకు అతీతంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. కళాశాలలు చేసే దోపిడి వల్ల అమాయకమైనటువంటి తల్లిదండ్రులు వీరి మాయలో పడుతూ మోసపోతున్నారు. కావున మీరు రాబోయే విద్యా సంవత్సరం 2025బి 2026 కు వీటిని అరికట్టడానికి ఒక విద్యా చట్టాన్ని అమలు చేయాలని మనవి చేశారు. అలాగే మన ప్రభుత్వ కళాశాలలు కూడా మంచి విద్యను అందిస్తున్నటువంటి విషయం వారికి తెలియజేయాలి. సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్



ఎడ్యుకేషన్ అధికారి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలలో తొక్కే కళాశాలపై కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగమైతున్నటువంటి విద్యను కాపాడుతూ ఈ కార్పొరేట్ కళాశాలలో చేస్తున్నటువంటి విద్య మాఫియాను వెంటనే అరికట్టాలని వారు విన్నపం చేశారు.





## వైభవంగా శ్రీమారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

గద్వాల జిల్లా ప్రతినిధి, మే30(ప్రభాత ఉదయం)కేటిదొడ్డి మండలంలోని కొండాపురం గ్రామంలో శుక్రవారం శ్రీ మారెమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న శ్రీమారెమ్మ తల్లి అమ్మవారు ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తుల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మించారు. నూతన ఆలయ ప్రారంభోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవారిని గ్రామం నుంచి ఆలయం వరకు భజనలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య ఊరేగించి హెూమం, మంత్రపుష్పం, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ నిర్మాణం

# పూర్తి చేసిన అధికారులు

### సంతోషం వ్యక్తం చేసిన ప్రయాణికులు

### "ప్రభాత ఉదయం" వార్తకు స్పందన




వరంగల్ మే 30,( ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ నగరంలోని పోచం మైదానంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న బస్సు షెల్టర్ ను ఇటీవల అధికారులు పైన కప్పు వేయించి సీటు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఏప్రిల్ 16వ తేదీన "బస్ షెల్టర్ నిర్మాణం పూర్తయ్యేది ఎన్నడో."..? అనే శీర్షికన ప్రభాత ఉదయం పత్రికలో ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు బస్సు షెల్టర్ నిర్మాణం పూర్తి చేశారు. దీంతో ప్రయాణికులు వేసవి సమయంలో నీడకు కూర్చునే పరిస్థితి ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కాకతీయ యూనివర్సిటీ ఎక్స్ రోడ్లో కాజీపేట కి వెళ్లే మార్గంలో కూడా అసంపూర్తి నిర్మాణంతో బస్ షెల్టర్ దర్శనమిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైకప్పు వేసి పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. లోకల్ బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. బస్ షెల్టర్ ఉంటే కూర్చోవడానికి వీలవుతుందని నీడకు నిలబడడం లేదా కూర్చోవడం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తో మాట్లాడుతున్న ప్రేమావతిపేట ప్రజలు

## ప్రేమావతిపేట్ నుంచి వ్యవసాయ వర్శిటీలోకి వాహనాలు వెల్లడానికి దారి వదలండి

బుద్వేల్, మే 30(బుద్వేల్): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన గేట్లను మూసివేయడం, ప్రేమావతిపేట్ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని దేవాలయాలకు వాహనాల పై రాకుండ అడ్డు గోడలు నిర్మించడంపై ప్రేమావతిపేట్ బస్తీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మైలార్దేవుపల్లిలోని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నివాసంలో ఆయనను కలసి తమ మొరను వినిపించారు. ప్రేమావతిపేట్ బస్తీ ప్రజల భూములను తీసుకుని ఏర్పాటు చేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయంలోకి ప్రేమావతిపేట్ వారినే రాకుండ వైస్ చాన్సలర్ గా ఉన్న ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య కక్ష సాధింపు దోరణితో వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. హిందు దేవాలయాలు ఉన్న వర్శిటీ ప్రాంగణంలోకి రాకుండ అడ్డుకుంటున్నారని, దీనిపై మాట్లాడి ప్రేమావతిపేట్ నుంచి వర్సిటీ రోడ్డు లోకి వాహనాలు వెళ్లడానికి దారిని వదిలేలా చూడాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో మాట్లాడి ప్రేమావతిపేట్ ప్రజల డిమాండ్ ను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వివిధ పార్టీల నాయకులు కె.ఎస్ దయానంద్. ఎన్.ధనుంజయ, గోల్కొండ రాజ్ కుమార్ , ఎడ్లకాడి సూర్యం, పొన్న మోని మల్లేష్ యాదవ్. మజ్జిగ సరింహ్మా యాదవ్, మదుసూదన్ రెడ్డి, రమీందర్ ముదిరాజ్ తో పాటు పెద్ద సంఖ్యలో ప్రేమావతిపేట్ బస్తీ ప్రజలు ఉన్నారు.

## కారు బైక్ ఢీకొని యువకుడు మృతి



కొత్తకోట, మే 30(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలోని జి.పి.ఆర్ గార్డెన్ సమీపంలో గురువారం రాత్రి కారు బైక్ కు ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కొత్తకోట పట్టణానికి చెందిన బాలరాజ్ ( 25) అనే యువకుడు కానా యపల్లి చెరువులో చేపలు పట్టడానికి తన బైక్ %టూ. 32.జ%6135 పై రోజువారీగా వెళుతుండేవాడని గురువారం రాత్రి పదిన్నర గంటల సమయంలో బైక్ పై వెళు తున్న క్రమంలో వనపర్తి నుండి కొత్తకోటకు వస్తున్న %టూా11.=%1247 కారు వేగంగా బైకు ను ఎదురెదురుగా ఢీ కొట్టడంతో బాలరాజు అక్కడికక్కడే చనిపోయాడని చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై ఆనంద్ తెలిపారు .

## మహిళల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

# అనేక సంక్షేమ పథకాలను తీసుకొని వచ్చింది: ఎమ్మెల్యే

### మహిళ అభివృద్ధి సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారికి క్యాప్ సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్ మే 30, (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ నగరంలోని దుర్గాభాయి మహిళ శిశు వికాస కేంద్రం మడికొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా నందు నర్సింగ్ విద్యార్థుల క్యాపింగ్ ఉత్సవము , నర్సింగ్ శిక్షణ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన వారికి మెమో అందజేసే కార్యక్రమానికి రాష్ట్ర మహిళ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజ్ కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకు మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి జయశ్రీ పుష్పగుచ్ఛం అందజేసి కాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణులైన ముగ్గురు విద్యార్థులను శాలువాతో సత్కరించి జిల్లా స్థాయి లో ఉత్తీర్ణులైన వారిని ఎమ్మెల్యే అభినందించారు. తదనంతరం బ్యూటిషన్ కోర్స్ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభా రాణి , చైర్మన్ , జిల్లా అధికారి, ఎం.డి , ఆర్ జె డి , ప్రెస్ మిత్రులను పోలీస్ అధికారుల్ని ఎమ్మెల్యే నాగరాజు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



నాగరాజు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులకు, బ్యూటిషన్ కోర్స్ పూర్తి చేస్తున్న వారికి మెమో లు అందజేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉంద న్నారు. మానవ సేవే మాధవ సేవ అనే విధంగా నర్సింగ్ విద్య పూర్తి చేసుకొని ఆసుపత్రిలో పనిచేసే సమయంలో చిరునవ్వుతో రోగులను ఆహ్వానించి రోగాన్ని నయం చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రసాదించే చేతులకు చేసే చేతులు మిన్న అన్న ఆలోచనతో పని చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు.. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ కొత్తలోనే 7 వేల నర్సింగ్ ఉద్యోగాలు పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రం అందజేశారన్నారు. మీరు కూడా ఇక ఉన్నత స్థాయికి వెళ్లాలని నేను కోరుకుంటున్నాను అన్నారు. మహిళా ప్రాంగణంలో ఉన్న రోడ్ల సమస్యను ఏమైనా సమస్యలు ఉంటే అన్నిటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డిమహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. అలాగే నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన కొత్తలో చెప్పాను నా నియోజకవర్గానికి విద్యా, వైద్యం రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని చెప్పానన్నారు. అందులో భాగంగానే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు చదివే గురుకుల విద్యాలయాలలో వసతుల కోసం నాణ్యమైన పౌష్టికాహారం అదేవిధంగా విద్యార్థుల కోసం సుమారు 50 వేల రూపాయలు క్రీడా వస్తువులను పంపిణీ చేశానన్నారు. నేను ఒక రోటరీ క్లబ్ మెంబర్ విద్యార్థుల కోసం 15 లక్షల రూపాయల బంక్ బెడ్లను పర్వతగిరి, ఐనవోలు మండలాల కస్తూరి బాలికల పాఠశాలకు అందించానన్నారు. ఇలా ఒక్కొక్కటిగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం నా పిడిఎఫ్ నిధుల నుంచి సుమారు 2 కోట్ల రూపాయలతో కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మీరు కుటుంబాలకు దూరంగా ఉండి శిక్షణ పూర్తి చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి థాంక్స్ టు రేవంత్ అన్న అని సెల్ఫ్ మీ మొబైల్ లో స్టేటస్ పెట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి చంద్రకాంత్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి జయశ్రీ , ఆర్జెడిఝాన్సీ, డాక్టర్ అప్పయ్య తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

మొదటి పేజీ తరువాయి...

స్పందించారు. పాక్పై యుద్ధం సరిగా చేయక ట్రంప్కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి కోల్పోయింది ఏంటి చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు

## బ్రహ్మోస్తో పాక్కు నిద్రలేని రాత్రులు

మొదటి పేజీ తరువాయి...

నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త



మ్యాన్ హెూల్ను పరిశీలిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి, గ్రేటర్ కమిషనర్

## మంచినీటి, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కార్యాచరణ:

### జలమండలి ఎండి అశోక్ రెడ్డి

### జీహెచ్ఎంసీ కమీషనర్, జలమండలి ఎండీ లు క్షేత్రస్థాయిలో తనిఖీ

### యాకుత్పుర ఎమ్మెల్యేతో కలిసి నియోజకవర్గంలో పర్యటన

### మౌలానా చిల్లా ప్రాంతంలో మురుగు సమస్య కట్టడికి కార్యచరణ

### ఇరుశాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయం.

యాకుత్ పుర, మీ 30(ప్రభాత ఉదయం) యాకుత్పుర శాసనసభ నియోజకవర్గంలో మురుగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ఇరుశాఖల ఆధ్వర్యంలో సంయుక్త కార్యచరణ చేపట్టనున్నారు. నియోజకవర్గం మౌలనా చిల్లా ప్రాంతంలోని గంగానగర్ నాలా పరివాహక ప్రాంతంలో వర్షాకాలంలో మురుగునీరు నివాసాలకు చేరి ఈ ప్రాంత నివాసులు పలు ఇక్కట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమీషనర్ కర్ణన్, స్థానిక శాసన సభ్యుడు జాఫర్ హుస్సేన్ కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ, జీహెచ్ఎంసీ ప్రాజెక్టు విభాగం చేపట్టిన నాలా విస్తరణ పనుల కారణంగా సమీప ప్రాంతాలలో జీహెచ్ఎంసీ చిన్న చిన్న రెయిన్వాటర్ డ్రైన్లు, జలమండలికి సంబంధించిన సీవరేజ్ లైన్లలో పూడిక పెరిగి వర్షాల సమయంలో మురుగు సమస్య తీవ్రమైంది. ఈ సమస్య పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ చొరవతో జలమండలి ఎండీ, జీహెచ్ఎంసీ కమీషనర్ సంబంధిత అధికారులతో కలిసి ఏకకాలంలో నాలాలు, సీవరేజ్ లైన్లలోని పూడికతీత పనులు చేపడితే ఓ మేరకు సమస్య తీరినట్టేనని అంచనా వేశారు. అలాగే కొన్ని ప్రాంతాలలో ఇంటికింద భాగంనుంచి ప్రవహించే నాలాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ నాలాల పనులు చేపట్టడానికి సాధ్యసాధ్యాలను పరిశీలించాలని ఇరుశాఖల అధికారులను సూచించారు. అలాగే నాలా విస్తరణ పనుల సమయంలోని సమాంతరంగా జలమండలి సీవరేజ్ లైన్ల నిర్మాణం సైతం పూర్తి చేయాలని జలమండలి అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. అలాగే నిర్మాణ సమయంలో సీవరేజ్ ఫ్లోకు అనుగుణంగా సీవరేజ్ లైన్ల లెవల్ మ్యాచ్ అయ్యేలాగా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఆపరేషన్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సీజీఎంలు నాగేంద్ర, వినోద్ భార్గవ, జీఎంలు సంతోష్కుమార్, శ్యామ్సుందర్ నాయక్, అశోక్లతో పాటు జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీటి బిల్లులపై అజ్ఞాత వ్యక్తుల మెసేజ్లు నమ్మవద్దు

### జలమండలి యాజమాన్యం

### వినియోగదారులకు జలమండలి విజ్ఞప్తి

ఖైరతాబాద్, మే 30(ప్రభాత ఉదయం) కొందరు అజ్ఞాత వ్యక్తులు గుర్తు తెలియని మొబైల్ నెంబర్లనుంచి.. జలమండలి నల్లాబిల్లు చెల్లించకుంటే కనెక్షన్ తొలగిస్తామని, తప్పుడు సమాచారాన్ని వినియోగదారులకు %హమీ% ద్వారా చేరవేస్తున్నారని జలమండలి దృష్టికి వచ్చింది. అలాంటి మెసేజ్లకు స్పందించకూడదని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది. మొబైల్ నెంబర్ 84271 56645 నుంచి ఈ రాత్రి 9:30 నిమిషాలకు గతనెల బిల్లు చెల్లించకపోతే మీ నల్లా కనెక్షన్లు తొలగిస్తామని మెసేజ్ పంపిస్తున్నారు. అలాగే మరిన్ని వివరాలకోసం 9064953421 ను సంప్రదించమని పేర్కొంటున్నారు. ఆ నెంబర్ను సంప్రదించగానే ప్రాసెసింగ్ కోసమని %ూాఖ% ఫైల్ను వాట్సాప్ద్వారా పంపిస్తారు. అయితే ఈ విషయంపై ఇలాంటి మెసేజ్లు జలమండలి పంపించినవి కావని, హైదరాబాద్ ప్రజలు ఇటువంటి సందేశాలకు స్పందించకుండా, పై నెంబర్లను సంప్రదించకుండా, వాట్సాప్కు వచ్చిన %ూాఖ% ఫైల్లను డౌన్లోడ్ చేయకుండా/ఇన్స్టాల్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని జలమండలి వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తోంది. జలమండలి నుంచి అన్ని అధికారిక సమాచారాలు కేవలం అధికారిక మార్గాల (అన్నీ పేపర్లు, వివిధ టీవీ చానెల్లు) ద్వారా జారీ చేస్తుంది. ఈ విషయమైనా.. ఏవైనా సమస్యలు లేదా సేవా సంబంధిత సందేహాలు ఉంటే జలమండలి కస్టమర్ కేర్ 155313కి సంప్రదించాలని కోరుతుంది.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### రాజేంద్రనగర్, శివరాంపల్లి, కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి, ఇబ్రహీం బాగ్‌లలో ..

రాజేంద్రనగర్/గండిపేట, మే 30(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి, కాటేదాన్, రాజేంద్రనగర్, మైలార్దేవ్పల్లి, ఇబ్రహీం బాబు డివిజన్ పరిధిలోని ఇబ్రహీం భాగ్ లలో విద్యుత్ సరఫరా లో శనివారం అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు. శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నేషనల్ పోలీస్ అకాడమీ కాలనీ, శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీ, ప్రభుత్వ పాఠశాల, హసన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన హసన్ నగర్, శివరాంపల్లి, ఎన్టీఆర్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోగల ప్రాంతాలైన బాబా నగర్, అక్బర్ హిల్స్, హసన్ నగర్, ప్రాంతాలలో సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు, శ్రీదేవి హౌసింగ్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీదేవి కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, యూనివర్సిటీ, పిల్లర్ నెంబర్ 258 ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం దుర్గా నగర్, దుర్గా హిల్స్, టీఎన్జీఎస్ కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్, మైలార్దేవ్ పల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేష్ నగర్, సప్న టాకీస్ ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, కాటేదాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన విశ్వకర్మ ఇంజనీరింగ్ కంపెనీ, బ్యాటరీ కంపెనీ, బసప్ప హోటల్ ప్రాంతం, హనుమాన్ టెంపుల్ ప్రాంతం, మినార్ హోటల్ ప్రాంతం, సప్న టాకీస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.



**మైలార్దేవ్పల్లి లో..**

మైలార్దేవపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అయేషా కాలనీ, అలీ నగర్, అహమ్మద్ నగర్, కింగ్స్ ఎవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ, రెహమత్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన క్రిస్టల్ టౌన్, రహమత్ కాలనీ, వాదేయి ఫర్హాన్, మహేశ్వరి ఆయిల్ మిల్, లింక్ సిటీ ప్రాంతాలలో మధ్యాహ్న 3 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, అబ్దుల్లా కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అబ్దుల్లా కాలనీ, పటేల్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**ఇబ్రహీం బాగ్ సెక్షన్లో...**

ఇబ్రహీం భాగు విద్యుత్ సెక్షన్ పరిధిలో అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి 9:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13, కులి కుతుబ్షా కాలనీ, పెంటయ్య నగర్ కాలనీ, స్కైలా అపార్ట్మెంట్స్, వినాయక నగర్ ఫేస్ టు, ఉప్పల్ గూడా విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గౌతమీ కాలనీ మాత శ్రీ కాలనీ అగ్రికల్చర్ ప్రాంతాలలో సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర వరకు, పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 నుండి 10:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 1, 2, బీసీ ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, శివాలయం, తిరుమల హిల్స్, డాలర్ హిల్స్, కిర్జ , తులజీరాం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గో గ్రీన్ కాలనీ, తుల్జీరామ్ ఆలయం వెనక ప్రాంతం, అల్కాపూర్ రోడ్ నెంబర్ 23, 25, 26, 27, 28, 29,, 16, సెక్షన్ 4, జన చైతన్య విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు హనుమాన్ నగర్, నాగేశ్వరరావు వెంచర్, ఎంప్లాయిస్ కాలనీ, తిరుపతమ్మ ట్రాన్స్ఫార్మర్, శ్రీ హోమ్స్, బి ఆర్ సి విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4:30 నుండి 5 గంటల వరకు బిఆర్సి, సాయి చంద్ర కాలనీ, వినాయక నగర్ ఫేస్ 1, అంజలి గార్డెన్, ఎల్ఐసి కాలనీ, సంతోష్ నగర్ కాలనీ, న్యూ లక్ష్మీ నగర్ కాలనీ, హనుమాన్ నగర్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 9:30 వరకు హనుమాన్ నగర్, శివపురి కాలనీ, శ్రీనివాస కాలనీ, హల్మార్క్ విల్లాస్, ఎస్ ఆర్ డి జి స్కూల్, పద్మావతి విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు పంచవటి కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇబ్రహీం భాగ్ (మణికొండ) సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు

**రాజేంద్రనగర్ సెక్షన్ లో..**

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ప్రాంతాలైన జలాల్ బాబా నగర్, సులేమాన్ నగర్, జయశంకర్, రాజేంద్రనగర్ ప్రాంతాలలో మధ్యాహ్న మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు రాజేంద్రనగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల ఇంజనీర్లు కోరారు.

## తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షునిగా డాక్టర్ కె.పవన్ చంద్రారెడ్డి ప్యానెల్ ఘన విజయం

బుద్వేల్ , మే 30 (ప్రభాత ఉదయం) : ప్రతిష్టాత్మకమైన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) గుర్తింపు సంఘం ఎన్నికలలో డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి ప్యానెల్ విజయం సాదించింది. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం ఓట్ల లెక్కింపు జరిగింది. పవన్ చంద్రారెడ్డి అధ్యక్షునిగా, డాక్టర్ జె . కమలాకర్ ఉపాధ్యక్షునిగా, డాక్టర్ సల్లా సౌజన్య ప్రధాన కార్యదర్శిగా, డాక్టర్ పి.రమేశ్ సంయుక్త కార్యదర్శిగా భారీ మెజారిటీతో విజయం సాదించారు. డాక్టర్ ఎం.రాజేశ్వర్ నాయక్ ప్యానెల్ తరపున పోటీ చేసిన డాక్టర్ పి.ప్రశాంత్ కోశాధికారిగా విజయం సాదించారు.

**ర్యాలీగా వైస్ చాన్సలర్ చాంబర్ కు....**

టాసా ఎన్నికలలో అధ్యక్షునిగా గెలుపొందిన డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు డాక్టర్ జె. కమలాకర్, డాక్టర్ సల్లా సౌజన్య, డాక్టర్ పి.రమేశ్. డాక్టర్ పి.ప్రశాంత్ లు బ్యాండు మేళాల ఊరేగింపు మధ్య వ్యవసాయ కళాశాల నుంచి వర్సిటీ పరిపాలన భవనం వరకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ను కలిశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య గెలిచిన టాసా పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. కలసి యూనివర్సిటీ అభివృద్ధికి పనిచేద్దాం అంటు సూచనలు చేశారు.






టాసా పాలక వర్గ సభ్యులతో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య.. గెలిచిన టాసా ప్రతినిధులు

**అభినందనల వెల్లువ :**

టాసా ఎన్నికలలో గెలిచిన డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి బృందాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.రాజు, పాలకవర్గ సభ్యులు దశరత్, ఎస్.జయరాం, జి.పరమేశ్, ఎస్. రవీందర్ రెడ్డి, ఎం.సంజీవరెడ్డి, సులోచన, ఎస్ కె నజీర్ లు ఘనంగా సన్మానించి అభినందించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి కలసి పనిచేద్దాం అన్నారు. టాసా ఎన్నికలలో గెలిచిన వారిని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, ఎం.వేణు, సల్లా నరేశ్, వంగాల వెంకన్నలు పూలమాలలతో అభినందించారు.



వైస్ ఛాన్సలర్ తో డాక్టర్ కె పవన్ చంద్రా రెడ్డి



డాక్టర్ పవన్ చంద్రారెడ్డి

## వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల హక్కుల సాధన కోసం కృషి

**డాక్టర్ కె. పవన్ చం ద్రారెడ్డి**

బుద్వేల్, మే 30(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేతలుగా, అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి అన్నారు. ప్రతిష్టాత్మకమైన వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన టాసా ఎన్నికలలో డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి అధ్యక్షునిగా ఘన విజయం సాదించారు. ఈ సందర్భంగా ఆయన పాలకవర్గ సభ్యులతో కలసి విలేకరులతో మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాలుగా వ్యవసాయ వర్సిటీ అధ్యాపకులకు పీఆర్సీ ఏరియర్స్ రావాల్సి ఉందని, ఈ విషయమై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశామని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయం స్థాయిలో ప్రతి సంవత్సరం సీఏస్ నోటిఫికేషన్లు ఇచ్చి ప్రమోషన్లు కల్పించాలని, ఆ ప్రక్రియ ఇక మీదట ప్రతి సంవత్సరం సాఫీగా జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలో ఇతర విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలకు పెంచారని, వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాలలో మాత్రం 60 సంవత్సరాలే ఉందని, ఈ మూడు, విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అద్యాపకుల పదవీ విరమణ వయస్సును కూడా 65 సంవత్సరాలకు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ ఎల్ లీవులు ఎన్ క్యాష్ మెంట్ చేసుకునే వీలును 2017 నుంచి నిలిపి వేశారని, ఇక మీదట ఈఎల్ లను ఎన్ క్యాష్ చేసుకునేలా చూస్తామన్నారు. అధ్యాపకులందరికి హెల్త్ కార్డులు ఇప్పిస్తామని, ఇన్సురెన్స్ సౌకర్యం కల్పిసా బిమని, మెడికల్ రీ యంబర్స్ మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరతామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం భూములను ఇతర సంస్థలకు ఇవ్వకుండ చూస్తామని, వీలైతే వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అర్హులైన అధ్యాపకులు. బోధనేతర సిబ్బంది కి ఇంటి స్థలాలు ఇచ్చే విదంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. పరిశోధన, బోధన, విస్తరణ రంగాలకు పరిశోధన నిధులు, సౌకర్యాలు కల్పించాలని వైస్ చాన్సలర్ తో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామన్నారు.



డాక్టర్ సల్లా సౌజన్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య



డాక్టర్ జె కమలాకర్

## నాడు విద్యార్థి సంఘం నాయకులే.... నేడు శాస్త్రవేత్తల సంఘం నాయకులు

బుద్వేల్, మే 30(ప్రభాత ఉదయం) : వీరు ఒకనాటి విద్యార్థులు .....విద్యార్థి సంఘం నాయకులు.... నేడు వారే తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) నాయకులుగా ఎన్నిక కావడంతో అటు విద్యార్థులు... ఇటు అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులతో పాటు కార్మికులు, ఉద్యోగులు, అధ్యాపకులు, జర్నలిస్టులతో కలుపుగోలుగా ఉండే డాక్టర్ సల్లా సౌజన్య, డాక్టర్ జె కమలాకర్ లు సైంటిస్ట్ అసోసియేషన్ కు ఎన్నిక కావడం పట్ల అన్ని వర్గాల వారు మంచి నాయకులనే అధ్యాపక లోకం ఎన్నుకున్నారని మాట్లాడుకుంటున్నారు. భవిష్యత్తులో వీరు మరిన్ని పదవులను అదిరోహించాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ఒకే ఒక్కడు

బుద్వేల్, మే 30 (ప్రభాత ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్( టాసా) కు జరిగిన ఎన్నికలలో డాక్టర్ రాజేశ్వర్ నాయక్ ప్యానెల్ నుంచి కోశాధికారిగా పోటీ చేసిన డాక్టర్ పి ప్రశాంత్ ఒక్కరే గెలుపొందారు. దీంతో ఒకే ఒక్కడు గా ఆయన పేరు వర్సిటీ వర్గాలలో చర్చకు దారి తీసింది.



డాక్టర్ పి ప్రశాంత్





రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళ.. రోడ్డు పగిలి ప్రమాదం కరంగా మారిన దృశ్యం

## మణికొండ మున్సిపాలిటీలో రోడ్డు ఎప్పుడు బాగు చేస్తారు

**మణికొండ స్థానిక మహిళ నాయకురాలు సుమనళిని**

మణికొండ,మే30(ప్రభాత ఉదయం) మణికొండ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని మణికొండ స్థానిక మహిళ నాయకురాలు సుమనళిని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారుల నిర్లక్ష్యాన్ని ఆమె విమర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... పైపులైన్ రోడ్డు నుంచి అంజలి గార్డెన్ మీదుగా ల్యాంకో హిల్స్ కు వెళ్ళే రోడ్డు టీం 4 వారి డ్రైనేజ్ కారణంగా గత కొన్ని నెలలుగా బీటలు వారడం జరుగుతుందని వివరించారు. చిన్నపాటి మరమ్మత్తులు చేయడం మున్సిపల్ అధికారులకు పరిపాటి అయ్యిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారనీ, ఈ విషయమై ఎన్నోమార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం శూన్యమని అన్నారు. ప్రజలకు ముప్పు జరుగక ముందే పర్యవసానంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు.

## గోహత్యను అరికట్టాలి

**రాజేంద్రనగర్ బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**



రాజేంద్రనగర్,మే30 (ప్రభాత ఉదయం) గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని రాజేంద్రనగర్ బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం గగన్ పహాడ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి మాట్లాడారు.. బక్రీద్ సందర్భంగా రాష్ట్రంలో గోవధహో రెట్టింపు స్థాయిలో జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా వేలాది టన్నుల గోమాంసాన్ని విదేశాలకు తరలిస్తున్నారని తెలిపారు. గోవులను కాపాడాలనుకునే ఉద్దేశంతో 1977 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కానీ ఆ చట్టాలను ఏమీ పట్టించుకోకుండాహో ఇష్టానుసారంగా వివరిస్తున్నారని, వెంటనే దీన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు గోవుల అక్రమ తరలింపులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. హిందూవులు పవిత్రంగా పూజించే గోవులను వధించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గోవధ నిషేధ చట్టం అమలులో ఉన్నందున గోవులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను వధించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





కాటేదాన్‌లో నేల మట్టం చేసిన బెస్మిట్ లు

## అక్రమ నిర్మాణాలను సహించేది లేదు : తహసీల్దార్ బి.రాములు

బుద్వేల్, మే 30(ప్రభాత ఉదయం) : కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని చదును చేసి నిర్మాణాలు చేస్తుండగా సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు నేతృ త్వంలో రెవెన్యూ అధికారులు శుక్రవారం నేల మట్టం చేశారు. సర్వేనెంబర్ 156/1 పరిధిలోకి వచ్చే కాటేదాన్ ప్రాంతంలో తొమ్మిది బేస్మిట్లు నిర్మాణం చేసి పనులు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సునీత సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకుని బేస్మిట్లను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారికి, రెవెన్యూ సిబ్బందికి మద్య గొడవ జరిగింది.

**ప్రభుత్వ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దు : తహసీల్దార్ బి.రాములు**

కాటేదాన్ లోని ప్రభుత్వ స్థలంలో ఎవరు అక్రమ నిర్మాణాలను చేపట్టవద్దని, ఎవరైన చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు హెచ్చరించారు. కాటేదాన్ ఎస్టీ కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని తమ దృష్టికి రాగా వాటిని నేల మట్టం చేశామన్నారు. ఇక మీదట ఎవరైన నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## స్వాగతం........ సుస్వాగతం

బుద్వేల్, మే 30(ప్రభాత ఉదయం) : నలభై ఐదు రోజుల పాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కుటుంబ సభ్యుల తో కలిసి పర్యటించి శనివారం స్వదేశానికి తిరిగి వస్తున్న సీనియర్ పాత్రికేయులు కోట్ల చంద్రకాంత్ కు రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టులు స్వాగతం పలికారు.



# భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి మే 30(ప్రభాత ఉదయం)జూన్ 3 నుండి 20 వరకు జరిగే భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహశీల్దార్లు, డి.టి లు,ఆర్.ఐ.లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ... భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్,మ్యుటేషన్, నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు- చేర్పులు, వారసత్వ భూములు,సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు.జిల్లాలో ఇటిక్యాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా నిర్వహించి,దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూ భారతి కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికి చట్టాలు, నిబంధనలు,షెడ్యూల్ విషయాలలో పూర్తి అవగాహన ఉండాలన్నారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహసీల్దార్లు గ్రామాల వారిగా షెడ్యూల్ రూపొందించి పంపాలని ఆదేశించారు.జూన్ 3






నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుండి రెండు బృందాలు ఏర్పాటు చేసుకొని రోజుకో ఒక గ్రామాన్ని సందర్శించి,ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.గ్రామంలోనే ఉండి ప్రజల భూ సంబంధిత సమస్యలు,ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అసైన్డ్ భూములు ఉన్నచో,వాటిని గుర్తించి తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని,వాటిని సి.సి.ఎల్.ఏ కు పంపిస్తామని తెలిపారు.జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించి,ఆగస్టు 14కు ముందుగా అన్ని దరఖాస్తులు పరిష్కరించబడాలని సూచించారు.గ్రామంలో సదస్సు జరగబోయే తేదీని ఒక రోజు ముందు ప్రజలకు తెలియజేయాలని,దరఖాస్తు పత్రాలు కూడా ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని సూచించారు.ప్రతి రోజు సదస్సు పూర్తయ్యాక,వచ్చిన దరఖాస్తులను డేటాఎంట్రీ ఆపరేటర్ ద్వారా డిజిటల్ రూపంలో నమోదు చేయాలని సూచించారు.ప్రతి రోజు సదస్సు పూర్తయిన అనంతరం, బృందాలు జరిపిన వివరాలు మరియు స్పందనలపై పూర్తి నివేదిక జిల్లా కేంద్రానికి అందించాల్సి ఉంటుందని తెలిపాటు.భూ భారతి చట్టంతో తహసీల్దార్ స్థాయి నుంచే అప్పీల్‌కి అవకాశం ఉండటం వల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ భూ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాసరావు,తాసీల్దార్లు,డిటిలు, ఆర్.ఐ. లు తదితరులు పాల్గొన్నారు.



## యువతకు గంజాయి, పొగాకు, మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 30(ప్రభాత ఉదయం) యువత గంజాయి,పొగాకు వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారికి అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని తమ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి జీవిత ఆరంభంలోనే పొగాకు, సిగరెట్,మత్తు పదార్థాల వలన బానిసత్వం కలుగకుండా, అవగాహనతో పాటు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల ప్రవర్తన,మనోవృత్తి పై విద్యాశాఖ, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనిస్తూ, వారు చెడు అలవాట్ల వైపు మళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్తుపదార్థాలను వినియోగిస్తున్న కొంతమంది యువకులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ కూడా నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు విద్యాశాఖతో కలిసి కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి మొగలయ్య,డీ.డబ్ల్యు.సునంద , ఎఫ్.ఆర్.ఓ పర్వేజ్ అహ్మద్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ ఉపాధ్యాయుడితో విద్యార్థిని, విద్యార్థులు

## ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కొత్తకోట, మే 30 (ప్రభాత ఉదయం) వాళ్లంతా చిన్ననాటి మిత్రులు... పాఠశాలలో చదువుకుని వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థినీ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరం లో 7వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. 28 ఏళ్ల క్రితం చదివిన పూర్వ విద్యార్థులు కలుసుకొని తమ చిన్ననాటి విషయాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ను నాటి విద్యార్థులు శ్రీకాంత్, చాంద్ పాషా, రాంప్రసాద్, జావిద్ పాష , మాజీద్, శివకుమణ్,రజిత, సుమలత, శివనాగమ్మ, లక్ష్మి ప్రసశః నఫీసాబేగం లు సన్మానించారు.



## మందమర్రిలో ఘనంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

చెన్నూర్, మే 30. (ప్రభాత ఉదయం) : మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు, చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేష్ నాయకత్వంలో చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి నయీం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి నయూం మాట్లాడుతూ.. ఐటీ శాఖ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కోపర్తి నవీన్ ఎన్ ఎస్ యు ఐ కాతనపల్లి మున్సిపాలిటీ టౌన్ ప్రెసిడెంట్ దుర్గం అనిరుద్, అలాగే పల్లె దేవేందర్, గుమ్మల సుమన్, దండు వినయ్, గూటి మధుమోహన్, ఏదుల రాజన్న, మార్నింగ్ వెంకటేష్, స్వస్తిక్ మహేష్, ఉదయ్, సమీర్, పులకిత్ తదితరులు పాల్గొన్నారు.



## పురుగు మందుల పిచికారీలో జాగ్రత్తలు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 30(ప్రభాత ఉదయం)పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఓ భరతసింహ్మ తెలిపారు. శుక్రవారం కేటిదొడ్డి మండలం చింతలకుంట క్లస్టర్ రైతు వేధికలో పురుగు మందుల పిచికారి , ఎరువుల వాడకంలో జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ భరత్ సింహా మాట్లాడుతూ పంటలు సకాలంలో వృద్ధి మరియు దిగుబడి పెంపుకోసం పురుగు మందులు మరియు ఎరువుల వాడకం చాలా ముఖ్యం అని అన్నారు. ఎరువుల మందులు సరైన రీతిలో వాడకపోతే ఆరోగ్యానికి, పర్యావరణానికి నష్టం కలిగించవచ్చు అని తెలిపారు. మందుల పిచికారిసమయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.పురుగు మందులు పిచికారి చేసే ముందు %డ% తరువాత సురక్షిత దుస్తులు, మాస్క్, గ్లవ్స్, గాగుల్స్ ధరించాలని, గాలి బాగా ప్రవహించే సమయంలో మాత్రమే పిచికారి చేయాలని తెలిపారు. పిచికారి చేసే సమయంలో తినడం, త్రాగడం, పొగ తీయడం నివారించాలని, పిచికారి చేసిన వెంటనే సబ్బుతో చేతులు కడుకుని, స్నానం చేయాలని అన్నారు. ఖాళీ మందు సీసాలు పొలంలో పారవేయకూడదు %-% వాటిని సురక్షితంగా నిర్వర్తించాలని అన్నారు అలాగే ఎరువులు వేయడంలో జాగ్రత్తలు తప్పకుండా పాటించాలన్నారు. సమతుల్యంగా అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు వేయాలని, రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులను కూడా వినియోగించాలని సూచించారు. ఎరువులు వేసే ముందు మరియు తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఎరువులు నిల్వ చేసే ప్రదేశం చల్లగా ఉండాలి అని , పిల్లలు, పశువులు చేరనివ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల సీనియర్ నాయకులు ఎం. భీమ్ రెడ్డి

కొత్తకోట, మే 30 ( ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో మండల సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ మూలమల్ల భీమ్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ఎర్రగొల్ల శ్రీనివాసులు అలివేలమ్మ కుమారుడు నాగమల్లేష్ వివాహ వేడుకలు, బండారు చంద్రమౌళి దేవమ్మ కుమారు విష్ణు యాదవ్ వివాహ వేడుకలో ఆయన పాల్గొని నవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## స్నేహితునిపై కక్ష పెంచుకుని త్రాగిన మైకంలో హత్య



హత్యకు గురైన సాయి కార్తీక్

బుద్వేల్, మే 30(ప్రభాత ఉదయం): తన మొదటి భార్య తన తో విడాకులు తీసుకోవడానికి కారణమయ్యాడనే కక్షను మనస్సులో పెట్టుకుని, స్నేహితునిగానే ఉంటు తాగిన మైకం లో అతన్ని హత్య చేశాడో యువకుడు. మరో స్నేహితుని సైతం హత్య చేయాలని చూడగా అతను పారిపోయి పరిసర బస్తీ వాసులకు తెలుపడంతో వారు హత్య చేయడానికి వచ్చిన వ్యక్తిని పోలీసులకు పట్టించారు. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారు జామున రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ లో జరిగింది. ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి ..... కడప కు చెందిన సిద్ధారెడ్డి(30) క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తు బుద్వేల్ లో నివాసం ఉంటున్నాడు. అతని ఇంటి పక్కనే వరంగల్ కు చెందిన పైడిపాల సాయి కార్తీక్(31), నవీన్ (28)లు నివాసం ఉంటారు. ముగ్గురు స్నేహంగా ఉండేవారు. ఆరు సంవత్సరాల క్రితం సిద్ధారెడ్డి మొదటి భార్య అతనితో విడాకులు తీసుకుని పుటింటికి వెళ్లిపోయింది. దానికి కారణం పైడిపాల సాయి కార్తీక్, నవీన్ లే కారణమని సిద్దారెడ్డి అనుమానిస్తున్నాడు. అది స్నేహితులకు తెలుపకుండ వారితో, స్నేహంగానే ఉన్నాడు. గోలిసోడ విక్రయించే పైడిపాల సాయి కార్తీక్ సిద్దారెడ్డి వద్ద అవసరాల నిమిత్తం రూ. 8లక్షల వరకు అప్పుగా తీసుకున్నాడు. వాటిని ఇవ్వమని అడుగుతుంటే ఇస్తా..... ఇస్తా అని సాయి కార్తీక్ దాటవేస్తున్నాడు. ఇదిలా ఉండగా ముగ్గురు స్నేహితులు గురువారం రాత్రి సాయి కార్తీక్ నివాసంలో మద్యం త్రాగారు. తాగిన తర్వాత సిద్దారెడ్డి తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని అడిగాడు. దీంతో వారి మధ్య మాటా మాటా పెరిగి గొడవ జరిగింది. ఆ తర్వాత మళ్లీ బయటకు వెళ్లి మద్యం తెచ్చుకున్నారు. బాగా తాగిన తర్వాత నవీన్ బయటకు వెళ్లగా, ఇంట్లో ఉన్న సిద్ధారెడ్డి, సాయి కార్తీక్ లు మళ్లీ గొడవ పడ్డారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న మినీ గ్యాస్ సిలిండర్ తో సిద్ధారెడ్డి సాయి కార్తీక్ తలపై కొట్టడంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. బయట నుంచి వచ్చిన నవీన్ సాయి కార్తీక్ మరణించి ఉం డటాన్ని చూసి అరవడంతో అతన్ని కూడా హత్య చేయాలని ప్రయత్నించాడు. దీంతో నవీన్ బయటకు పరుగులు తీసి పక్కన ఉండే వారికి చెప్పడంతో వారు వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించారు. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సాయి కార్తీక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు. సిద్దారెడ్డి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు. కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యలు రహిత మణికొండ మున్సిపాలిటీ కోసం బీఆర్ఎస్ ప్రత్యేక కృషి

### బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ నాయకులు సీతారం ధూళిపాళ

మణికొండ,మే30(ప్రభాత ఉదయం) మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తామని పార్టీ మున్సిపాలిటీ నాయకులు సీతారం ధూళిపాళ అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అలకాపురిలో నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ చొరవతో పని చేయడం జరుగుతుందని వివరించారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మురుగు నీరు ఏరులై పారుతున్నాయని,అందుకుగాను పారుదల సాఫీగా సాగడానికి గాను మ్యాన్ హోల్స్ ను శుభ్రపరచాలని,మణికొండ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతూ జనాభా పెరుగుదలకు అనుగుణంగా పైప్ లైన్ లు మార్చాలని సూచించినట్లు తెలిపారు. ఎగుడు దిగుడుగా ఉన్న రహదారిలలో ప్రమాదాలు జరుగకుండా అవసరం ఉన్న చోట్ల వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు.ఆస్తి పన్ను పెంచిన విషయమై పునర్ ఆలోచన చేసి హైదరాబాద్ లో



పన్ను వసూలు విధానాన్ని అమలు చేయాలన్నారు.ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన చెత్త చెదారం సంబంధిత ప్రజలు తమ వంతు కర్తవ్యంగా శుభ్రపరచాలని,వీధిలో జమ అయిన చెత్తను వెంట వెంటనే మునిసిపల్ వారే శుభ్రపరచాలని,పార్కుల పరిస్థితి,మరి అందులో అమర్చిన జిమ్,పిల్లల ఆట వస్తువులు త్రిశంకు స్వర్గంలో ఉన్న మాదిరి పట్టించుకునే నాధుడే కరువైనట్లు స్థానిక ప్రజలు తెలిపారు.వీధి దీపాలు వెలిగి వెలుగక కొట్టుమిట్టాడుతున్నాడని,వాటిని సక్రమంగా వెలిగేలా చూడాలని,ట్రాన్స్ఫార్మర్ ల ఎర్తింగ్ సరిగా లేకపోవడంతో పరిసర ప్రాంతాల్లో వేళా పాలా లేకుండా విద్యుత్ శక్తి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.త్రాగు నీరు సరఫరా వ్యాపార ధోరణిలో కాకుండా సేవాభావంతో బేదభావం లేకుండా సమన్యాయంగా సరఫరా చేయాలన్నారు.రాబోయే తరుణంలో వర్షం నీటిని అరికట్టి భూగర్భ జలాలను పెంపొందించడానికి ప్రతి కూడలిలో హార్వెస్టింగ్ పిట్ లను కట్టడం వలన బోరింగ్ లలో నీటి ఊట పెరుగుతుందని ఆశాభావం వ్యక్త పరచారు.కావున సంబంధిత అధికారులు ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా వారి సూచనలు అమలు చేయాలని స్థానిక ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు.ప్రాంత పురజనులు ఎదుర్కొంటున్నా,చిన్నా,పెద్ద సమస్యలను తెలుపడం ద్వారా వాటి నివారణకై తమ వంతు కృషిగా సంబంధిత అధికారులను కలుస్తున్నామని వివరించారు.ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని,పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్నాథ్ రెడ్డి,గోరుకంటి విఠల్,సంగం శ్రీకాంత్,సుమనళిని,చెరుకూరి బాలాజీ,భానుచందర్,ఆరీఫ్ మహమ్మద్,రాజేంద్రప్రసాద్,యాలాల కిరణ్,బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608